# ఈ మార్కు కోసమే

-కొత్తపల్లి ఉదయబాబు

ఆ సమస్యను ఎలా చెబితే తనకు అర్థం అవుతుందా అని ఆలోచిస్తున్న నేను హఠాత్తుగా గుర్తుకొచ్చినట్టు పావనిని అడిగాను.

"ఫస్ట్ యూనిట్ మార్క్సు ఇచ్చారామ్మా?"

పావని మాట్లాడలేదు. తలదించుకుంది.

"చెప్పమ్మా! మార్కులు ఇచ్చారా లేదా?" రెండోసారి అడిగాను.

నాకంఠంలో వద్దనుకున్నా ప్రతిధ్వనించిన తీవ్రతకు భయపడింది కాబోలు. పావని ఏడవడం మొదలుపెట్టింది. ఐదు నిముషాలు వెక్కుతూనే ఉంది. అంతసేపు నేను మౌనంగానే కూర్చున్నాను.

"చూడు! నేను నిన్ను ఏమీ తిట్టకుండా కొట్టకుండా నువ్వు ఇలా ఏడవడం ఏమైనా బాగుందా? తప్పుకదూ! చెప్పు. మార్కులెన్ని వచ్చాయి?"

"పదకొండున్నర సార్!" వెక్కుతూనే చెప్పింది.

"మీ డాడీ ఏమన్నారు?"

"తి...తిట్టారు సార్!"

"పోనీలేమ్మా! నువ్వు ట్యూషన్‌లో జాయిన్ అయి నెల కూడా కాలేదు. ఇరవై అయిదు ఇరవై మూడు మార్కులు వచ్చేలా చేస్తానన్నాను. కానీ పదకొండున్నరే వచ్చాయి. ఈసారి ఇంకా మంచి మార్కులు తెచ్చుకోవడానికి ప్రయత్నం చేయి" అన్నాను ఓదార్పుగా.

"డాడీ తిట్టింది నన్ను కూడా సార్! మిమ్మల్ని" పావని ఒక్కసారిగా మళ్ళీ ఏడవసాగింది.

నేను గతుక్కుమన్నాను.

"ఏమని తిట్టారు? అయినా తిట్టింది నన్నయితే నువ్వు ఏడవడం ఏమన్నా బాగుందా చెప్పు? నీకిష్టమైతేనే చెప్పు ఇందులో నా తప్పు ఏమైనా ఉంటే దిద్దుకుంటాను" అన్నాను.

పావని తలఅడ్డంగా ఊపింది.

"లేదు సార్! అన్నీ మీరు చెప్పినట్టు స్టెప్పన్నీ కరెక్ట్‌గా వేసి చేశాను"

"నువ్వేమయినా ముసలమ్మవా! ఇలా చాదస్తంగా చేసి ప్రాణాలు తీస్తావేంటి? ముచ్చటగా మూడు స్టెప్పుల్లో ఆన్సర్ వచ్చేలా చెప్పాను కదా! ఏ తల మాసిన వెధవ చెప్పాడు నీకు అని మా టీచర్ అన్ని లెక్కలూ కొట్టేసింది సార్" అంది పావని వెక్కుతూనే

నేను నవ్వుకున్నాను. ఒక టీచర్ పట్ల మరో టీచర్‌కు ఉన్న ఇగో అది. అది నన్ను అన్నా బాధలేదు గానీ ఒక బాధ్యతాయుతమైన తండ్రి తన కూతురికి మార్కులు రాలేదని నన్ను తిట్టడం నాకు చివుక్కుమనిపించింది.

"ఇంతకీ మీ డాడీ ఏమన్నారు?" అడిగాను.

"నెలకి నూట యాభై రూపాయలు ఫీజు తీసుకున్నాడు. అంటే రోజుకు అయిదు రూపాయలు అయింది. పదకొండున్నర వచ్చేలా చెప్పాడంటే వాడేం టీచర్? వెంటనే ట్యూషన్ మానెయ్యి అన్నారు.'మీకు చెప్పడానికి ఖాళీ ఉండదు కదా! అక్కడికే వెళ్ళి రానివ్వండి' అంది మమ్మీ" అంది పావని.

ఆమె నోటితో కాదు ఆ మాటలు చెబుతున్నది. పాలలా నిష్కల్మషమైన మనసుతో.

"డాడీ ఏం చేస్తారు ఉద్యోగం?"

"బ్యాంకులో క్లర్క్ , మా మమ్మీ ఎలిమెంటరీ స్కూల్ టీచర్. అయినా మా మమ్మీకి ఈ లెక్కలు రావు సార్!"

"ఎన్నింటికి ఆఫీసు అయిపోతుంది?"

"ఆరింటికి ఇంటికి వస్తారు సార్! ఆ తరువాత పేపర్ చదువుతారు. నన్ను హోంవర్క్ చేసుకోమని తమ్ముడిని, మమ్మీని తీసుకుని ఓ గంట తిరిగి వస్తారు సార్. ఆ తర్వాత భోజనం చేసి టీవీ చూస్తారు. ఎప్పటివరకూ చూస్తారో తెలీదు. నాకు నిద్ర వచ్చి పడుకుంటాను" అంది పావని.

"నిన్ను బయటకు తీసుకెళ్లరా?"

"వర్క్సు ఎక్కువగా ఉన్నా, పరీక్షల రోజులైనా తీసుకెళ్లరు సార్! లేదంటే తీసుకెళ్తారు"

"సరే! నేను చెప్పిన పాఠాలన్నీ నీకు అర్థం అవుతున్నాయా?"

"అవుతున్నాయి సార్!"

"నిజంగా!"

"నిజంగా సార్! మీరు డౌటు వస్తే అడగమంటారు. ఎన్నిసార్లు అడిగినా ఓపిగ్గా చెబుతారు. మా టీచర్ అలా కాదు సార్! 'పెద్ద క్లాస్ ఫస్ట్‌వి బయలు దేరావు కూర్చో' అని కసురుతుంది సార్"

ఆ తరువాత నేను పావనిని పావుగంట పైనే వివిధ ప్రశ్నలు వేసి నాకు కావలసిన సమాధానాలు రాబట్టుకున్నాను.

అంతా విన్నాక "పావనీ! రేపటినుంచి నువ్వు ట్యూషన్‌కు రాకమ్మా!" అన్నాను.

తన లేత మనసు గాయపడినట్టుగా చూసింది పావని.

"అవునమ్మా! నేను గవర్నమెంట్ టీచర్‌ని కదా! వారంరోజులు ఏలూరులో ట్రైనింగ్‌కు వేశారు. ఉదయం ఎనిమిదింటికల్లా వెళ్ళిపోవాలి. రాత్రి ఇంటికి వచ్చేసరికి పదిగంటలవుతుంది. మళ్ళీ నేను ఊరి నుంచి వచ్చాక వద్దువుగాని" అన్నాను.

"అలాగే సార్!"

"అసలు నీకు ఇక్కడకు రావాలని సబ్జెక్టు నేర్చుకోవాలని ఉందా లేదా?"

"స్కూలే మానేసి ఇక్కడే నేర్చుకోవాలని ఉంది సార్" అంది పావని.

తనకు ఆ సమస్యను వివరంగా చెప్పి అలాంటిదే మరొకటి చేయమని ఆలోచనలో పడ్డాను.

* * *

సరిగ్గా ఇరవై రోజుల క్రిందట-

ఒక ఆత్మీయుడు సజెస్ట్ చేయడంతో పావనిని తీసుకుని ఆమె ఫాదర్ నా దగ్గరకు వచ్చాడు. ట్యూషన్ చెప్పమని కోరాడు. నేను విముఖత ప్రదర్శించాను. ఆయన బ్రతిమిలాడాడు. ఆత్మీయుని పేరు పదే పదే ప్రస్తావించడంతో అంగీకరించాను. ఫీజు ఎక్కువ చెప్తే మానేస్తాడేమోనని నూటయాభై చెప్పాను. వెంటనే డబ్బు చేతిలో పెట్టాడు. అతని టెక్నిక్ అర్థమైంది.

ఏమాత్రం ఖాళీ దొరికినా ఏ సామాజిక సమస్యకు ఏ పరిష్కారమార్గం సూచించగలనా అని ఆలోచించి కథగా మలిచే కథా రచయితను, సాహిత్యాభిమానిని నేను.

ప్రవృత్తికన్నా నాకు నా ఉపాధ్యాయవృత్తంటే ఎనలేని గౌరవం. ఎందుకంటే మా నోట్లోకి నాలుగు వేళ్ళు వెడుతున్నాయంటే ఆ పిల్లలే కారణం. వారే లేకుంటే మేము చెప్పే చదువు నిరర్థకం.

తెల్లకాగితాల్లాంటి మల్లెపూల మనసులతో

విద్యార్థులు క్లాసులో నేర్చుకోవాలి అన్న తపనతో అడుగుపెడతారు. దానిని జీవితాంతం ప్రతీ విద్యార్థి ముద్రించుకునేలా బోధించాల్సిన బాధ్యత ఉపాధ్యాయుడిది. ఒక మౌలిక భావన సరిగ్గా బోధించామా లేదా అన్నది ఉపాధ్యాయుడికి వెంటనే అర్థమవుతుంది. అలా చెప్పగలిగినప్పుడు ఏదో బోధించాం అని కాకుండా ఎంత చక్కగా ప్రతీ వాక్యం స్ఫుటంగా, క్షుణ్ణంగా అర్థమయ్యేలా చెప్పగలిగాను అన్న సంతృప్తి కలుగుతుంది. చదువుపరంగా మనం నేర్చుకున్న ప్రతీ మౌలిక భావనను తరువాత తరానికి పూర్తిగా అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులుగా మా మీద ఎంతైనా ఉంది. ఆ సంతృప్తి కలిగేటంతవరకూ నేను బోధిస్తూనే ఉంటాను. అందుకే నాది ఛాదస్తంలా కనిపిస్తుంది.

అయితే నా బాధ ఒకటే.

మా ఉపాధ్యాయుల నుండి మేము నేర్చుకున్నదే కొంత. ఆ కొంతలో నాకు తెలిసినదంతా చెప్పేటందుకు ప్రయత్నిస్తాను నేను. అయితే వాటిలో మళ్ళీ కొంత భాగాన్నే నేర్చుకుని బ్రతుకు తెరువు కోసం ఉపాధ్యాయులుగా మారుతున్న యువత తమ తరువాత తరానికి అందించే సబ్జెక్టు ఎంత? పోటీతత్వం ప్రబలిపోతున్న ఈరోజుల్లో విద్యార్థి ఎంతవరకూ వేగంగా ఉపాధ్యాయుడు చెప్పినవన్నీ నేర్చుకోగలుగుతాడు? అన్న ప్రశ్న నన్ను తొలిచి వేస్తూ ఉంటుంది.

అందుకే పావని నా దగ్గర ఏకైక స్టూడెంట్ అయినా ఆమె ఒక్కదాని కోసం నా గంటన్నర సమయం వెచ్చించాలా అని ముందుగా ప్రశ్నించుకున్నా, ఈ మాస్టారి వద్ద ఈ కాన్సెప్ట్ పరిపూర్ణంగా నేర్చుకోగలిగాను అనే ఆమె అందమైన భావనకు రూపం ఇవ్వడం కోసం అంగీకరించాను నేను.


"సార్! ఇక్కడ డౌటు చెప్పరా" అని చెప్పించుకుని ఆ సమస్య పూర్తిచేసి పావని వెళ్ళిపోయింది.

అంతా వింది కాబోలు శ్రీమతి.

"ముష్టి నూటయాభై రూపాయల కోసం ఏమిటో మీరు మీ ఛాదస్తం. మీకు తోచదు ఎవరైనా చెబితే వినరు. అసలు వాడెవడు మిమ్మల్ని మాట అనేందుకు? ఇంటికెళ్ళి నాలుగు దులిపేసి రండి..."


ఇది ప్రతీ ఇంటి భగవద్గీత. అందులో భార్యది విశ్వరూప సందర్శనం. భర్తది సవ్యసాచి అర్జునుడి





## వెరైటీ

'ఎప్పుడూ ఒకేలా ఉంటే జీవితం బోర్ అనిపిస్తుంది. అందుకే వెరైటీ కోరుకోవాలి' అంటోంది హేమమాలినీ తనయ ఈషాడియోల్. మొన్నమొన్నటి వరకూ సంప్రదాయబద్ధంగా జీవించిన ఈభామ ఇప్పుడు తన పంథాని మార్చేసుకుంది. యువ చిత్రంలో కొంచెం సెక్సీగా కన్పించిన ఈషా ఇప్పుడు తన సత్తా ఏమిటో నిరూపించుకోవాలని తెగ ఉవ్విళ్ళూరుతోంది. తాజాగా ఆమె నటించిన ధూమ్ చిత్రం కూడా ఆమె అంటే ఏమిటో తెలియచెబుతుంది. వెస్టన్ డ్రెస్సులతో సెక్సీగా కన్పించే ఈషా మున్ముందు చిత్రాల్లో ఎలా కన్పిస్తుందో చూడాలి మరి!




స్థానం అని నా అభిప్రాయం.

నవ్వుకుంటూ లేచి నా పనిలో పడ్డాను.

* * *

ఆ సాయంత్రమే పావనితో వాళ్ళ ఫాదర్ మా ఇంటికి వచ్చాడు.

"నమస్తే! రండి రండి" అన్నాను కుర్చీ చూపిస్తూ.

అతను కూర్చోకుండా నిలబడి నడుమున రెండు చేతులు పెట్టుకుని గంట పెట్టుకున్న ముఖంతో నన్ను ప్రశ్నించాడు.

"ఏంటి? మా అమ్మాయిని ట్యూషన్‌కు రావద్దన్నారా?"

"ఏంటి? నన్ను నానామాటలు తిట్టారంట" అంటాననుకున్నాడు కాబోలు.

అటువంటి సంస్కారహీనుడిని ఎడ్యుకేట్ చేయడం అవసరమనిపించింది నాకు.

"పావని ఇంటికి ఒక్కర్తీ వెళ్ళిపోగలదా?" అడిగాను.

"వెళ్లగలదు ఏం?"

"దయచేసి ఆ అమ్మాయిని ఇంటికి పంపేయండి" అన్నాను వినమ్రంగా.

అతను ఏమనుకున్నాడో "నువ్వు ఇంటికి వెళ్ళిపో! నేను మాట్లాడివస్తాను" అన్నాడు కూతురితో.

అప్పుడు పరిశీలించాను. పావని బాగా ఏడ్చి ఏడ్చి వచ్చినట్టుంది.

నాకేసి తండ్రికేసి మార్చి మార్చి చూసి వెళ్లిపోయింది.

"కూర్చోండి" మళ్ళీ అన్నాను కూర్చోమన్నట్టుగా.

"అయినా డబ్బు తీసుకుని పిల్లను ట్యూషన్‌కు రావద్దనడమేనా సంస్కారం?" వెటకారంగా అని కూర్చున్నాడు.

అతన్ని కూర్చోమనడం నా తప్పయినట్టే ఫీలయ్యాను.

అయినా తప్పదు. అతను ఒక మూర్ఖత్వంలో ఉన్నాడు. ముందు దానిని వదిలించాలి.

"మీరేం చదివారు?" అడిగాను నేను.

"బిఎస్సీ!"

"పూర్తి చేశారా?"

"వాట్ నాన్సెన్స్ క్వశ్చన్. పాసవకుండా బ్యాంకు జాబిస్తారా? ఫస్ట్‌క్లాస్" అన్నాడు గర్వంగా.

"గ్రూప్"

"ఎంపిసి"

"అంటే మీరు ఆర్డినరీ వ్యక్తి కాదన్నమాట. ఫస్ట్ క్లాస్‌కు చెందిన వ్యక్తన్నమాట" అన్నాను నిదానంగా ద్వంద్వార్థంగా.

"ఎస్. నేను ఎక్కడకు వెళ్లినా ఫస్ట్ క్లాస్‌లోనే వెళ్తాను. ఎక్కడ ఉన్నా ఫస్ట్ క్లాస్‌గానే వ్యవహరిస్తాను. అందుచేత మీరానాడు అడగకపోయినా ఫీజు ఇచ్చేశాను" ముష్టిపారేశాను అన్నంత తేలికగా చెప్పాడు.

"అలాగా! కానీ మీరు నా దృష్టిలో ఎల్‌కెజికి కూడా అనర్హులు" అన్నాను సూటిగా చూస్తూ.

"వ్వాట్! ఏమిటి మీరంటున్నది?"

"ఎస్. ఫస్ట్ క్లాసు చదువు చదివిన మీకు కనీస సంస్కారం లేకపోవడం మీ దౌర్భాగ్యం. ఫస్ట్‌క్లాసు చదివే కుర్రాడికి ఎదుటి వ్యక్తితో అదీ మన అవసరం ఉండి వచ్చిన వ్యక్తితో ఎలా మాట్లాడాలో తెలుస్తుంది. అందుకే మీరు ఎల్‌కెజికి కూడా అనర్హులు" అన్నాను.

"మీరు నన్ను అవమానిస్తున్నారు?"

"మీరు నన్ను అవమానించిన దానికన్నానా? చూడండి. మీరెవరో నాకు తెలీదు. నా ఆత్మీయుడు మిమ్మల్ని నా దగ్గరకి పంపాడు. అతను నిజంగా మీకు ఆత్మీయుడు. ఎందుకంటే మీ అమ్మాయి బిలో ఏవరేజ స్టూడెంట్. అటువంటి అమ్మాయికి పదిమందీ ఉన్నచోట అయితే అర్థం కాదని, అర్థం చేసుకోలేదని చెప్పి నా పేరు సజెస్ట్ చేశాడు. మీరెవరో తెలియకపోయినా అతను నాకు ఆత్మీయుడు కాబట్టి నేను అంగీకరించాను. మీ అహంకారాన్ని ఫీజు రూపంలో నా ముందుపెట్టారు. మీ అమ్మాయి చదువుగురించి నాతో బేరాలాడారు. ఎన్ని ట్యూషన్లు మారినా మీ అమ్మాయికి ఫండమెంటల్స్ అర్థంకావడం లేదని, అందుకు క్రిందక్లాసుల ఫండమెంటల్స్‌ని కూడా బోధించమని కోరారు. నేను ఆ విధంగానే మీ అమ్మాయికి చదువు చెప్పాను. యూనిట్‌కు ముందు నేను ఇక్కడ పెట్టిన పరీక్షలో మీ అమ్మాయికి ఇరవై ఒక్క మార్కులు వచ్చాయి. కానీ స్కూల్లో పదకొండున్నరే వచ్చాయి.

అందుకు మీరు వాడికేం వచ్చు? ఫీజు తీసేసుకుని సరిగ్గా చదువు చెప్పడా అని నన్ను నిందించడం ఎంతవరకూ న్యాయం?

ఇదుగో మీ అమ్మాయి ఫీజుగా నాకిచ్చిన నూట యాభై. మరో నూట యాభై ఎక్కువేసి మూడువందలు ఇస్తున్నాను" అని టేబుల్ మీద ఉన్న పర్సులోంచి తీసి మూడువందలు అతనికి అందించాను.

"ముందివి తీసుకోండి" అన్నాను.

"ఎందుకు? వద్దు...వద్దు" అన్నాడు.

"ముందు పట్టుకోండి సార్" బలవంతంగా అతని పిడికిలిలో ఉంచాను.

"ఇప్పుడు చెప్పండి. నన్ను మీరు తిట్టిన తిట్లు వెనక్కు తీసుకోగలరా?"

"అసలు మిమ్మల్ని నేను తిట్టానని ఎవరు చెప్పారు? మా పావనే చెప్పి ఉంటుంది. నరికే స్తాను దాన్ని?" అతను ఆవేశంగా అరిచిన అరుపు నాలుగు గోడల మధ్య ప్రతిధ్వనించింది.

"ఇది మీ ఇల్లుకాదు. మీకు సంస్కారం లేదని అందుకే అన్నది. డబ్బు మొహాన వడేశాం కాబట్టి మీ అమ్మాయికి ఫస్ట్‌క్లాస్ మార్కులు రావాలనుకో వడం మీ అత్యాశ. ఉపాధ్యాయుడి పట్ల మీకు గల చులకనభావానాకి పరాకాష్ఠ. బిఎస్సీ ఎంపిసి చదివి ఏడోతరగతి లెక్కలు మీ కన్న కూతురికి అర్థం అయ్యేలా చెప్పుకోలేని మీ చేతగానితనం. దానికి ఖాళీలేదు అని పేరు పెట్టుకుని ఆఫీసయిపోయి ఇంటికి వచ్చాక అమ్మాయి చదువు పట్టించుకో కుండా బజార్లు తిరిగిరావడం మీ బాధ్యతలేని జీవి తానికి నిదర్శనం.

అటు కాన్వెంట్ లోను, ఇటు ట్యూషన్ లోను వేలకు వేలు డబ్బు కట్టామనే ఆలోచన తప్ప ఆ డబ్బుకి ఎక్కడ న్యాయం జరుగుతోందో తెలుసు కోకపోవడం మీ మూర్ఖత్వం. అన్నిటికంటే ముఖ్యంగా టీచర్ ఎవరో చెబితేనే తప్ప, లేదా పర్య వేక్షణ ఉంటేనే తప్ప చదువు చెబుతాడు అనుకో వడం మీ అమాయకత్వం.

మీరేకాదు ఈనాటి సమాజంలో టీచర్లంటే సాటి ఉద్యోగిగా ఉద్యోగులకే ఒక చులకనభావం. ప్రతీ నాయకుడు వేదికలెక్కి విద్యార్థుల్ని తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే అని ఉపన్యాసాలి వ్వడం పరిపాటి అయిపోయింది. నేను చెప్పేది ఒక్కటే.

దయచేసి ఉపాధ్యాయుల్ని నిందించకండి. ఉపాధ్యాయులు ఇంకా కష్టపడి పనిచేసేలా స్ఫూర్తిని ఇవ్వండి. వారిలోనూ దాగి ఉన్న ప్రతి భల్ని వెలికితీసి అవి విద్యార్థులలో ప్రతిబింబిం చేలా సలహాలివ్వండి. సూచనలివ్వండి.

దయచేసి మీ అమ్మాయి మనసులో టీచర్ల పట్ల విషబీజాలు నాటకండి. మీ అమ్మాయిని నా దగ్గరకాకపోతే మరోచోట చదివించుకోండి. ఇంక మీరు వెళ్లవచ్చు" అన్నాను.

అంతవరకూ నేను ఎంత ఆవేశంగా మాట్లా డానో రెండు నిముషాల తర్వాత ఆయాసం తీరాక గానీ నాకు అర్థంకాలేదు.

అతను తలవంచుకుని "ఐయాం సారీ!" అంటూ డబ్బివ్వబోయాడు.

నేను మొహం తిప్పుకున్నాను అసహ్యంతో.

అతను ఆ డబ్బుతో వెళ్ళిపోయాడు.

★ ★ ★

మూడురోజుల తర్వాత నాకు ఓ బరువైన ఉత్తరం అందింది.

చించి మడతలు విప్పేసరికి అందులోనుంచి మూడు వందరూపాయల నోట్లు క్రింద పడ్డాయి.

అందులో ఇలా ఉంది.

"పూజ్యులైన ప్రభాకరం మాష్టారికి!

పావని తండ్రి నమస్కారాలు. నా సంస్కారహీ నతకు సిగ్గుపడుతున్నాను. నేనెవరో తెలియకపో యినా మీరు నాపట్ల ప్రవర్తించిన తీరు, చూపిన ఔదార్యం, నాకుమార్తె పట్ల మీరు చూపిన అంకిత భావం మా పాప నోట్స్ చూస్తే నాకు అర్థం అయింది. మిమ్మల్ని క్షమార్పణ అడిగేటందుకు కూడా నాకు అర్హత లేదు. మీ స్థానంలో నేనుండి నా స్థానంలో మీరుంటే తలుపులు వేసి లాగి లెంప కాయ కొట్టాక ఏదైనా మాట్లాడేవాడిని. ఓ తండ్రిగా నేను చేయవలసిన బాధ్యతని గుర్తించేలా చేశారు. మీరు ఆశించే మార్పుకు ఇది పునాది కావాలని అందుకోసమైనా మీరు ఈ సంఘటనకి కథ రూపం కల్పించాలని కోరుతున్నాను. పావనికి మిమ్మల్ని ద్రోణాచార్యుడిని చేసి నేను ఏకలవ్యుడినై చదువు నేర్పుతాను. తప్పనిసరిగా ఏదో ఒక నాడు మీదగ్గ రకు పావనిని తీసుకువస్తాను.

సెలవు
క్షమాపణలతో
పేరు రాసుకోలేని
పావని తండ్రి"

★ ★ ★

మూడేళ్ల తర్వాత

ఎస్ ఎస్ సి స్టేట్ పదిర్యాంకుల్లో పావనిది ఐదో ర్యాంకు. ఆ సాయంత్రం పావనితో ఆమె తండ్రి వచ్చాడు నా దగ్గరకు.

నేను సంతృప్తి నిండిన కళ్లతో ఆయనను అభి నందించాను.

"కంగ్రాట్స్. మీరు సాధించారు"

"దానికి స్ఫూర్తి మీరే! వస్తాం సార్"

వాళ్ళు వెళ్ళిపోయారు.

'ఈ బీజం ఎంతమంది చదువరుల తండ్రులను వ హా ర ు స్తుందో చూడాలి మరి' అనుకుంటూ కథ చదవడం ప్రారంభించాను.

★

## ఆశ్చర్యం

"నేను నెల తప్పానని తెలియగానే ఆయన ఎంత సంబరపడిపోయారో తెలుసా? వెంటనే డైమండ్ నెక్లెస్ కొని తెచ్చి ప్రెజెంట్ చేసారు" ఆనందంగా, గర్వంగా చెప్పింది వనజ.

"మరి నేను నెల తప్పానని చెప్పినప్పుడు అబార్షన్ చేయించుకోమన్నాడే" తోలెడు ఆశ్చర్యపోయింది పెళ్లికాని అమాయకపు పక్కింటి అమ్మాయి.

## పోలిక

"స్త్రీని ప్రకృతితో ఎందుకు పోల్చారో తెలుసా?" అడిగాడు తెలుగు మాస్టారు.

"ఎందుకంటే ప్రకృతిలాగే ఆమె కూడా ఎప్పుడు ఎలా ప్రవర్తిస్తుందో చెప్పలేం కనుక" సమాధానం చెప్పాడు స్టూడెంట్.

–జి.వి.సత్యనారాయణ (తోకలపూడి)

## బాధ

"పెళ్లయి సంవత్సరం కూడా కాలేదు. అప్పుడే నన్ను వదిలిపోయారా" భర్త శవం ముందు ఏడ్వసాగింది ఓ భార్య.

"అదృష్టవంతుడు. అట్టేకాలం భార్యతో బాధపడలేదు. పూర్వజన్మలో ఎంతో పుణ్యం చేసి వుంటాడు" అన్నాడు అక్కడున్న ఓ భార్యా బాధితుడు.

## అలవాటు

"మీకు సిగరెట్ తాగే అలవాటు వుందా?" అడిగాడు డాక్టర్.

"అబ్బే లేదండీ" చెప్పాడు పేషెంట్.

" పని వత్తిడితో టెన్షన్‌గా వుంది. ఒక దమ్ము లాగించేసి ట్రీట్‌మెంట్ మొదలుపెడ తాను" అన్నాడు డాక్టర్.

–గోపాల్ శ్రీహరి (పాకాల)

